# శాతవాహన యుగానంతరం

1. ఇక్ష్వాకుల రాజ్య స్థాపకుడు?

ఎ) రుద్ర పురుషదత్తుడు బి) క్షాంతమూలుడు

సి) వీరపురుష దత్తుడు డి) ఇక్ష్వాక దత్తుడు

2. ఇక్ష్వాకుల రాజధాని?

ఎ) విజయపురి బి) ప్రతిష్టానపురం సి) వేంగి డి) బెజవాడ

3. ఏ రాజ వంశ కాలంలో ఆంధ్రదేశంలో బౌద్ధమతం విలసిల్లింది?

ఎ) వేంగి చాళుక్యులు బి) బృహత్పలాయనులు సి) శాతవాహనులు డి) ఇక్ష్వాకులు

4. బృహత్పలాయనుల రాజధాని?

ఎ) వేంగి బి) ధాన్య కటకం సి) అమరావతి డి) గూడూరు

5. జయవర్మ ఆంధ్ర రాజవంశాల్లో దేనికి చెందినవారు?

ఎ) వేంగి చాళుక్యులు బి) శాలంకాయనులు

సి) ఆనందిగోత్రులు డి) బృహత్పలాయనులు

6. శాలంకాయన రాజ్యస్థాపకుడు?

ఎ) జయవర్మ బి) హస్తివర్మ సి) విజయదేవవర్మ డి) నందివర్మ

7. శాలంకాయనుల రాజధాని?

ఎ) గూడూరు బి) రాజమహేంద్రవర్మ సి) శ్రీ పర్వతం డి) పెదవేగి

8. పల్లవులను ఓడించి దక్షిణాదికి తరిమివేసి కృష్ణానది దక్షిణ తీరప్రాంతాన్ని పాలించిన ఆంధ్ర దేశ రాజులు?

ఎ) శాలంకాయనులు బి) శాతవాహనులు సి) చాళుక్యులు డి) ఆనందగోత్రులు

9. ఆనందగోత్రుల రాజధాని?

ఎ) కందరపురం బి) అమరావతి సి) బట్టిప్రోలు డి) గూడూరు

10. విష్ణు కుండిన రాజ్యస్థాపకుడు?

ఎ) విక్రమేంద్ర వర్మ బి) నందివర్మ

సి) మొదటి మాధవర్మ డి) మొదటి ఇంద్రవర్మ

11. ఉండవల్లి గుహలయాలు నిర్మించిన రాజులు?

ఎ) శాతవాహనులు బి) విష్ణుకుండినలు సి) పల్లవులు డి) తూర్పు చాళుక్యులు

12. పల్లవుల రాజధాని?

ఎ) కాంచిపురం బి) మధురై సి) వేంగి డి) అమరావతి

13. పల్లవుల రాజ లాంఛనం?

ఎ) వృషభం బి) పెద్దపులి సి) సింహం డి) చేప

14. పల్లవ వంశ మూల పురుషుడు?

ఎ) కుబ్జ విష్ణువర్ధనుడు బి) వీరకూర్చవర్మ సి) నరసింహవర్మ డి) మహేంద్ర వర్మ

15. మహాబలి (మామల)పురం రేవు పట్టణాన్ని నిర్మించిన పల్లవరాజు?

ఎ) వీరకూర్చవర్మ బి) మహేంద్రవర్మ

సి) మొదటి నరసింహవర్మ డి) అపరాజిత వర్మ

16. మహాబలిపురంలోని తీరదేవాలయాన్ని కట్టించిన పల్లవ రాజు?

ఎ) మొదటి నరసింహవర్మ బి) రెండో నరసింహవర్మ

సి) మహేంద్రవర్మ డి) నందివర్మ

17. కులోత్తుంగ చోళ బిరుదాంకెతుడై గంగైకొండ చోళాపురం(చోళరాజ్యం)ను పాలించిన రాజేంద్రుడు ఎవరి కుమారుడు?

ఎ) రాజరాజ నరేంద్రుడు బి) విమలాదిత్యుడు

సి) విజయాదిత్యుడు డి) శక్తివర్మ

18. ఆంధ్ర మహాభారతాన్ని రచించిన ఆదికవి నన్నయ ఏ రాజు కొలువులోనివాడు?

ఎ) గుణగ విజయాదిత్యుడు బి) మొదటి అమ్మరాజు

సి) రాజరాజ నరేంద్రుడు డి) మొదటి విష్ణువర్ధనుడు

19. తూర్పు చాళుక్యుల్లో సుప్రసిద్ధ రాజు?

ఎ) విమలాదిత్యుడు బి) మొదటి అమ్మరాజు

సి) గుణగ విజయాదిత్యుడు డి) చాళుక్య భీముడు

20. తూర్పు (వేంగి) చాళుక్యుల కాలంలో ఆంధ్ర దేశం సందర్శించిన చైనా యాత్రికుడు?

ఎ) మెగస్తనీసు బి) ఫాహియాన్ సి) హుయాన్‌త్సాంగ్ డి) నికోలోడి కొంటి

21. తూర్పు చాళుక్య రాజ్య స్థాపకుడు?

ఎ) వీర కూర్చవర్మ బి) గుణగ విజయాదిత్యుడు

సి) కుబ్జ విష్ణువర్ధనుడు డి) మొదటి అమ్మరాజు

22. రాజరాజ నరేంద్రుని రాజ్య పరిపాలనా కాలం?

ఎ) క్రీ.శ 1991–1015 బి) క్రీ.శ 1019–1061

సి) క్రీ.శ 1011–1018 డి) క్రీ.శ 922–935

23. తూర్పు చాళుక్యుల రాజధాని?

ఎ) అమరావతి బి) బెజవాడ సి) ధాన్యకటకం డి) వేంగి (ఏలూరు)

24 . తూర్పు చాళుక్యుల రాజధానిని వేంగి నుంచి రాజమహేంద్రవరానికి ఎవరు మార్చారు?

ఎ) రాజరాజ నరేంద్రుడు బి) విమలాదిత్యుడు

సి) గుణగ విజయాదిత్యుడు డి) మొదటి అమ్మరాజు – II

25. నన్నయ ఆంధ్ర మహాభారతాన్ని రచించడంలో ఎవరు సహాయం చేశారు?

ఎ) పంపకవి బి) నారాయణ భట్టు సి) దండి డి) నన్నెచోడుడు

26. మహాసేనాని పాండురంగడు ఏ చాళుక్యరాజు కొలువులోనివాడు?

ఎ) కుబ్జ విష్ణు వర్ధనుడు బి) విమలాదిత్యుడు

సి) రాజరాజ నరేంద్రుడు డి) గుణగ విజయాదిత్యుడు

27. శాలంకాయనుల ఆరాధ్య దైవం?

ఎ) విరూపాక్ష స్వామి బి) వేంకటేశ్వర స్వామి

సి) చిత్రరథ స్వామి డి) గౌతమ బుద్ధుడు

28. వేంగి (తూర్పు) చాళుక్య రాజ్యస్థాపకుడైన కుబ్జ విష్ణువర్ధనుడు ఎవరి ప్రతినిధిగా పాలించినాడు?

ఎ) మొదటి పులకేశి బి) రెండో పులకేశి సి) శ్రీ హర్షుడు డి) దంతి దుర్గుడు

29. బాదామి (వాతాపి) చాళుక్యుల రాజధాని?

ఎ) వేంగి బి) మధుర సి) వాతాపి డి) అమరావతి

30. తూర్పు చాళుక్యులతో నిరంతరం పోరాడిన రాజులు?

ఎ) మౌర్యులు బి) కళింగులు సి) రాష్ట్రకూటులు డి) పల్లవులు

31. వేంగి చాళుక్యుల కాలంలో వర్తక సంఘానికి ప్రధాన కేంద్రం?

ఎ) పెనుగొండ బి) బెజవాడ సి) వేంగి డి) కొల్లిపాక

32. తూర్పు చాళుక్యుల రాజ లాంఛనం?

ఎ) వరహా బి) నంది సి) సింహం డి) పెద్దపులి

33. రెడ్డి రాజుల కాలంలో ఘనంగా జరిగిన ఉత్సవాలు?

ఎ) నవరాత్రులు బి) వసంతోత్సవాలు సి) కోడిపందాలు డి) గుర్రపు పందాలు

34. రెడ్డి రాజుల రాజధానిని అద్దంకి నుంచి కొండవీడుకి మార్చిన రాజు?

ఎ) పెద్దకోమటి వేమారెడ్డి బి) ప్రోలయ వేమారెడ్డి

సి) కుమారగిరి రెడ్డి డి) అనవోతారెడ్డి

35. వెలమల రాజధాని రాచకొండ జిల్లాలో (ప్రస్తుతం) ఉంది?

ఎ) ప్రకాశం బి) గుంటూరు సి) నల్గొండ డి) కృష్ణా

36. అద్వైత మత స్థాపకుడు శంకరాచార్యుడు ఏ శతాబ్దంలో జన్మించాడు?

ఎ) క్రీ.శ. 8వ శతాబ్ధి బి) క్రీ.శ. 6వ శతాబ్ధి

సి) క్రీ.శ. 12వ శతాబ్ధి డి) క్రీ.శ. 14వ శతాబ్ధి

37. అమరావతి ఇపుడు ఏ జిల్లాలో ఉంది ?

ఎ) గుంటూరు బి) ప్రకాశం సి) ఖమ్మం డి) కృష్ణా

38. మద్యాచార్యుని వేదాంతాన్ని ఏ పేరుతో పిలుస్తారు?

ఎ) ద్వైత్వం బి) అద్వైతం సి) వీరశైవ డి) విశిష్టాద్వైత

39. 'శాలంకాయన' అనే పదానికి అర్థం?

ఎ) వరాహం బి) నంది

సి) సింహం డి) మత్స్యం

39. ఇక్ష్వాకుల్లో చివరి వాడు?

ఎ) రుద్రపురుష దత్తుడు బి) వీరపురుష దత్తుడు

సి) మొదటి ఎహుబల శాంతమూలుడు డి) రెండో ఎహుబల శాంతమూలుడు

41. ఇక్ష్వాకుల కాలంలో బౌద్ధ మతాభివృద్ధికి నిదర్శనం?

ఎ) ఉపాసిక బోధి శాసనం బి) నానాఘాట్ శాసనం

సి) నాసిక్ – కార్లే శాసనాలు డి) హాతిగుంఫా శాసనం

42. ఆనంద గోత్రీకులు ఎవరి సామంతులు?

ఎ) శాలంకాయనులు బి) కాకతీయులు సి) శాతవాహనులు డి) పల్లవులు

43. మొదటి హిందూ దేవాలయాన్ని కట్టించిన ఆంధ్ర వంశ రాజులు?

ఎ) శాతవాహనులు బి) పల్లవులు సి) ఇక్ష్వాకులు డి) కాకతీయులు

44. ఇక్ష్వాక రాజ్య పతనాంతరం స్వతంత్రులైనది?

ఎ) ఆనంద గోత్రులు బి) బృహత్పలాయనులు సి) శాలంకాయనులు డి) విష్ణుకుండినులు

45. బృహత్పలాయనులు గురించి తెలిపే ఒకే ఒక ఆధారం?

ఎ) భట్టి ప్రోలు శాసనం బి) సింహాచల శాసనం

సి) కొండముది శాసనం డి) బియ్యారం చెరువు శాసనం

46. 'త్రికూట మలయాధిపతి' అను బిరుదు ఎవరికి కలదు?

ఎ) మొదటి మహారాజు మాధవవర్మ బి) రెండవ మాధవ వర్మ

సి) మూడవ మాధవ వర్మ డి) రెండవ విక్రమేంద్ర వర్మ

47. గూడూరు (కుదూరు) ఏ వంశరాజుల రాజధాని?

ఎ) బృహత్పలాయనులు బి) రెడ్డి రాజులు

సి) ఆనంద గోత్రులు డి) శాలంకాయనులు

48. తూర్పు చాళుక్య రాజుల్లో సుప్రసిద్ధుడు?

ఎ) కుబ్జ విష్ణు వర్ధనుడు బి) గుణగ విజయాదిత్యుడు

సి) రెండవ పులకేశి డి) మొదటి చాళుక్య భీముడు

49. తొలి చాళుక్యుల నాటి కుడ్య చిత్రాలు (పెయిటింగ్స్) ఎక్కడ లభ్యమయ్యాయి?

ఎ) అమరావతి బి) అచ్చంపేట సి) అజంతా డి) భట్టి ప్రోలు

50. శాలంకాయనుల రాజముద్రికల పై ఉన్న చిహ్నం?

ఎ) పెద్దపులి బి) సూర్యుడు సి) నంది డి) వరాహం

**జవాబులు**

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | బి | 2. | ఎ | 3. | డి | 4. | డి | 5. | డి | 6. | సి | 7. | డి |
| 8. | డి | 9. | ఎ | 10. | సి | 11. | బి | 12. | ఎ | 13. | ఎ | 14. | బి |
| 15. | సి | 16. | బి | 17. | ఎ | 18. | సి | 19. | సి | 20. | సి | 21. | సి |
| 22. | బి | 23. | డి | 24. | డి | 25. | బి | 26. | డి | 27. | సి | 28. | బి |
| 29. | సి | 30. | సి | 31. | ఎ | 32. | ఎ | 33. | బి | 34. | ఎ | 35. | సి |
| 36. | ఎ | 37. | ఎ | 38. | ఎ | 39. | బి | 40. | డి | 41. | ఎ | 42. | డి |
| 43. | సి | 44. | ఎ | 45. | సి | 46. | బి | 47. | ఎ | 48. | బి | 49 | సి |
| 50. | సి | | | | | | | | | | | | |

SAKSHI